A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 131 శుక్రవారం డిసెంబర్ 01- 2023 పేజీలు 4. వేల :4 /

## రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకె

# అవుకు రెండో టన్నెల్ ప్రారంభం.



ఆంధ్ర ప్రగతి అవుకు/నంద్యాల నవంబర్ 30: వరద జలాలను ఒడిసిపట్టి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. ప్రజల సాగు, త్రాగు నీటి అవసరాలను తీరుస్తూ లక్షలాది రైతన్నలకు మేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జలయజ్ఞంలో మరో మైలురాయి.

'అవుకు రెండో టన్నెల్ ప్రారంభోత్సవం..

రాయలసీమ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ గాలేరు నగరి సుజల స్రవంతిలో భాగంగా రూ. 567.94 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన అవుకు ప్రాజెక్ట్ మొదటి, రెండో టన్నెలు... మూడవ టన్నెల్, ఇతర అనుబంధ పనుల్లో భాగంగా కూడా ఇప్పటికే రూ.934 కోట్ల విలువైన పనులు పూర్తి.. దీనితో ఇప్పటికే మొత్తం రూ. 1,501.94 కోట్ల విలువైన పనులు పూర్తి.. గురువారం అవుకు రెండో టన్నెల్ను జాతికి అంకితం చేసి గోరకల్లు రిజర్వాయర్ నుంచి అవుకు రిజర్వాయర్ కు 20,000 క్యూసెక్కుల నీటిని నంద్యాల జిల్లా జిల్లా మెట్టుపల్లె వద్ద విడుదల చేసిన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.. **మిగతాది 3లో...**



## కడప పెద్ద దర్గా ఉరుసులో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్

ఏపీ ముఖ్యమంత్రి జగన్ కడపలో పర్యటించారు. కడపలోని పెద్ద దర్గా (అమీన్ పీర్ దర్గా) ఉరుసు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజార్లకు ప్రభుత్వం తరపున చాదర్ సమర్పించారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. దీనికి ముందు ముఖ్యమంత్రి నంద్యాల జిల్లాలో పర్యటించారు. గాలేరు – నగరి ప్రాజెక్టులో అంతర్భాగమైన అవుకు రెండో టన్నెల్ ను ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారు. మరోవైపు ఉరుసు నాలుగో రోజైన ఈరోజు దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ఆయన శిష్యులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిన్న రాత్రి ముషాయిరా హాల్లో ప్రముఖ గాయకులతో ఖవ్వాలీ కచేరీ నిర్వహించారు. ఉరుసు ఉత్సవాలకు స్థానికులే కాకుండా బయటి ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు

## బీఆర్ఎస్ దాడులకు దిగింది..

### -సాగర్ డ్యాం ఘటన ఖండిస్తున్నా: కిషన్ రెడ్డి

యువత చాలా ధైర్యంగా బీజేపీ కోసం పని చేశారన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను తట్టుకొని బీజేపీ కార్యకర్తలు చాలా ధైర్యంగా ప్రచారం నిర్వహించారన్నారు.కొన్ని చోట్ల బీజేపీ కార్యకర్తలు పార్టీ పక్కన నిలబడి పోరాటం చేశారన్నారు. బీఈఆర్ఎస్ పార్టీ గత వారం రోజులుగా అనేక చోట్ల భౌతిక దాడులకు పాల్పడ్డారన్నారు. దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించలేదన్నారు కిషన్ రెడ్డి. దీక్షా దివాస్ పేరుతో బీఆర్ఎస్ సెంటిమెంట్ రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. పోలీసులు కేసీఆర్ చెప్పినట్లే నడుచుకున్నారన్నారు. పోలీసుల కళ్ల ముందే.. మద్యం, డబ్బు విచ్చలవిడిగా పంపిణీ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీపై అసత్య ప్రచారం చేసిందన్నారు. ముఖ్యమంత్రి, ప్రధాని కలిసి ఉన్న ఫోటోను చూపించి తప్పుడు ప్రచారం చేసిందని విమర్శించారు.మరోవైపు సాగర్ డ్యాం వద్ద ఘటనను కిషన్ రెడ్డి ఖండించారు. ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆరోగ్యకరమైనది కాదు. గేట్లు ఎత్తి నీరు తీసుకెళ్లిపోవడం సరైన పద్ధతి కాదన్నారు కిషన్ రెడ్డి. ఏకపక్షంగా గేట్లు ఎత్తి నీరు తీసుకెళ్లడం కరెక్ట్ కాదన్నారు. బీఆర్ఎస్, వైసీపీలు రెండు పార్టీలు ఆడిన డ్రామా ఇది అని విమర్శించారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని వీరు ఆడిన పెద్ద దొంగ నాటకమన్నారు.



### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై

## వైసీపీకి ప్రేమెందుకో..?






ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 30:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార వైసీపీకి ఏంటి సంబంధం.? 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో వైసీపీకి, తెలంగాణలోని అధికార బీఆర్ఎస్ పూర్తి సహాయ సహకారాలు అందించిన మాట వాస్తవం.చంద్రబాబు, గులాబీ పార్టీని కెలికారు.. ఒళ్ళు మండి, వైసీపీకి మద్దతిచ్చింది గులాబీ పార్టీ.! ఆ దెబ్బకి టీడీపీ కేవలం 23 సీట్లకు పరిమితమైన సంగతి తెలిసిందే. తమకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అప్పట్లో సహకరించిన గులాబీ పార్టీకి, ప్రస్తుతం వైసీపీ తెలంగాణలో సహకరిస్తోంది.

బీఆర్ఎస్ పార్టీకి వైసీపీ సానుభూతిపరులు తెలంగాణలో సహకరించడాన్ని తప్పు పట్టలేం. తెలంగాణలో వైసీపీ లేదు గనుక, వైసీపీ అభిమానులు తెలంగాణలో ఏ పార్టీకి అయినా సహకరించొచ్చుగాక.! ఇది ప్రజాస్వామ్యం.. ఎవరిష్టం వాళ్ళది.

అయితే, బీఆర్ఎస్ మీద ఈగ వాలినా వైసీపీ మద్దతుదారులు తట్టుకోలేకపోతున్నారు. బీజేపీ మీద మండిపడుతున్నారు, టీడీపీని తూలనాడుతున్నారు, కాంగ్రెస్ పార్టీ మీద విమర్శల సంగతి సరే సరి. జనసేన విషయంలో వైసీపీ మద్దతుదారులు చేస్తున్న యాగీ అంతా ఇంతా కాదు.

అవసరమా ఇదంతా.? అని కొందరు వైసీపీ సానుభూతిపరులే వ్యాఖ్యానిస్తున్నారంటే, ఏ స్థాయిలో వైసీపీ మద్దతుదారులు కొందరు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్ని సీరియస్‌గా తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. గులాబీ పార్టీకే వైసీపీ శ్రేణులు మద్దతిస్తున్నాయి. వైసీపీ జెండాల్లేవుగానీ, బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో వైసీపీ క్యాడర్ స్పష్టంగా కనిపిస్తోంది.

ఆసక్తికరమైన విషయమేంటంటే, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టాక ఆమె వెంట నడిచిన వైసీపీ క్యాడర్, ఆమె తెలంగాణ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడంలేదనగానే, వైటీపీ జెండా వదిలేసి, గులాబీ జెండా పట్టుకోవడం.!

## తెలంగాణలో ముగిసిన పోలింగ్..

### -ఈవీఎంలలో అభ్యర్థుల భవిష్యత్తు!

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకు... మిగిలిన ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కు తెరపడింది. 5 గంటల లోపు పోలింగ్ బూత్ ల వద్ద క్యూ లైన్లలో ఉన్నవారికి మాత్రం ఓటు వేసే అవకాశం ఉంటుంది. పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమయింది. మరో గంట, గంటన్నరలో క్యూ లైన్లలో ఉన్న వారు కూడా వారి ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. డిసెంబర్ 3న ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. ఎన్నికల్లో నిలబడ్డ 2,290 మంది అభ్యర్థుల భవితవ్యం 3న తేలనుంది. తదుపరి ప్రభుత్వం ఎవరిదో తేలిపోనుంది. ఈ ఎన్నికలు అక్కడక్కడ చిన్నిచిన్న ఘర్షణలు మినహా ప్రశాంతంగా జరిగాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గడం నిరాశాజనకమైన విషయంగా చెప్పుకోవచ్చు.



## ఎన్నికలకు సిద్ధమవుతున్న జనసేన అధినేత పవన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 30:

జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2024 ఎన్నికలకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే టీడీపీతో పొత్తుతో ఫామ్‌లో ఉన్న జనసేనను జెట్ స్పీడ్‌తో ప్రజలకు దూసుకెళ్లేలా వ్యూహరచన చేయబోతున్నారు.జనసేన పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేసేందుకు పూర్తి సమయం వెచ్చించనున్నారు. మార్చిలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. అందుకే పవన్ కల్యాణ్ ఇక ఫుల్ టైమ్ రాజకీయాలపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.

ఇప్పటికే సినిమా షూటింగ్‌లకు విరామం ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ దర్శక నిర్మాతలకు సమాచారం ఇచ్చారు. క్యాడర్‌ను సైతం సమాయత్తం చేసేందుకు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసేందుకు పవన్ కల్యాణ్ రెడీ అవుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ 1న పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమాయత్తం చేయనున్నారు.

వచ్చే ఎన్నికల్లో ఎలాంటి పాత్ర పోషించాలి అనేదానిపై దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది. ప్రజల్లోకి చొచ్చుకుపోయేలా ఎలాంటి విధి విధానాలను అనుసరించాలి అనే అంశాలపై పార్టీ నేతలతో చర్చించి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తారని తెలుస్తోంది. అలాగే వారాహి విజయయాత్రకు సంబంధించి మలివిడత ఎక్కడ నుంచి ప్రారంభించాలి అనేదానిపై కూడా ఓ నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఓటర్ల జాబితాలో అక్రమాలు, వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసే అంశాలపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.





# విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 30

పత్తి విత్తన శుద్ధి కేంద్రాలను వ్యవసాయ అధికారులు. గురువారం తనిఖీ చేశారు వ్యవసాయ శాఖ కమిషనర్ వారి మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు రెండు మిత్ర శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు రోజులుగా సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు కలసి నంద్యాల మండలములో గల ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడము జరిగినది.ఈ కార్యక్రమములో బాగంగా భవ్య సీడ్స్, వినాయక అగ్రో ఏజెన్సీస్ మరియు బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్ విత్తన శుద్ధి కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి. రాజశేఖర్ గారు మాట్లాడుతూ కేవలము వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, అలాగే విత్తన శుద్ధి చేసే ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణా మండలి నుండి అనుమతులు పొంది వుండాలని తెలియజేశారు.కార్యక్రమము లో బాగంగా వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ లో 03 లాట్ లలో %ఐ ఎశీశీఅ% స్ట్రిప్ టెస్ట్ నిర్వహించారు ఇందులో %ఐ% నెగెటివ్ వచ్చినది.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తన శుద్ధి చేసిన తరువాత వచ్చే వ్యర్థాలకు %జుూ% ప్లాంట్ ని ఉపయోగించాలని, ప్రతి ఒక్క విత్తన శుద్ధి కేంద్రము యొక్క యజమాని విత్తన శుద్ధి కేంద్రానికి సంబందించిన అన్ని రిజిస్టర్లు నిర్వహించాలని తెలియజేశారు. అలాగే విత్తన శుద్ధి పూర్తి అయిన తరువాత మిగిలిన రెమినెన్ట్ విత్తనాలను కు సంబందించి కూడా రిజిస్టర్ నిర్వహించాలని తెలియజేశారు.ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే వారిపై విత్తన చట్టము 1966 మరియు విత్తన నియంత్రణ క్రమము 1983 ప్రకారము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.

ఆంధ్ర ప్రగతి మహానంది, నవంబర్ 30:



తపాళాశాఖలో జిడిఎస్ లుగా విధులు నిర్వహిస్తున్న వారికి సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు.భారత తపాలా శాఖలో జిడిఎస్ లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ఈనెల 12న నిరవధిక సమ్మె నిర్వహించేందుకు పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా నే ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జిడిఎస్ సర్కిల్ సెక్రటరీ మర్రెడ్డి,జమాల్ భాష, టి వి.హరీష్,రావుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మహానందిశ్వరునికి అన్నాభిషేకం.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 30:

మహానంది క్షేత్రంలో వెలసిన మహానందీశ్వర స్వామికి అన్నాభిషేక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసంలో వచ్చినటువంటి స్వామి వారి జన్మదిన ఆరుద్ర నక్షత్ర సందర్భంగా అనాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు. శాస్త్ర యుక్తంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాత హరి కిషన్ దంపతులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు గంగిశెట్టి మల్లికార్జున వేద పండితులు శాంతారావు భట్ నాగేశ్వర శర్మ ఉప ప్రధాన అర్చకులు మరియు పాలకమండలి సభ్యుడు అర్జున్ శర్మ తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు మండలంలోని గాజులపల్లి ఆర్ఎస్ సమీపంలో ఉన్న మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో నంద్యాలకు చెందిన మార్కెట్ ప్రసాద్ ఆధ్వర్యంలో కూడా అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.





# రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ పోటీలలో గెలివి పాఠశాల విద్యార్థులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 30: నంద్యాల జిల్లాలో జరిగినటువంటి జిల్లాస్థాయి ఎస్.జి.ఎఫ్ పోటీలలో గెలివి పాఠశాల విద్యార్థులు చెస్ క్రీడలో నలుగురు రెస్లింగ్ క్రీడలో ఇద్దరు నంద్యాల జిల్లా నుండి ఎంపికైనందుకు గెలివి స్కూల్ మేనేజ్మెంట్ మరియు ప్రిన్సిపాల్ నోబుల్ మాథ్యూ ఎంపికైన విద్యార్థులను మరియు వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు వెంకట శివ,భీమా,హేమలత లను అభినందిచారు. ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచిప్రతిభ చూపించాలని తెలియజేశారు.

# ప్రజల సమస్యల పరిష్కరించాలి.




ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 30: కొత్తపేట.4గ్రామ సచివాలయంనందు గ్రామ పంచాయతీ సెక్రెటరీ బాలు నాయక్ కి. ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. వై ఆశీర్వాదం ఆయన కలిసి సున్ని పెంట గ్రామం సమస్యలపై వినతిపత్రం ఇచ్చి న అనంతరం మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రధానంగా సుండి పెంట గ్రామపంచాయతీలో ప్రజలు నివాసముంటున్న మరియు కొత్తగా నిర్మాణం చేసుకుంటున్న వారికి అలాగే ఒకే ఇంట్లో రెండు మూడు కూటుంబాల వారు కలసి ఉన్న ఇండ్లకి విద్యుత్ కరెంట్ మీటర్లు ఇప్పించగలరని కొన్ని చోట్ల వీధిలైట్లు లేకప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణం వీధిలైట్ల ఏర్పాటు చేయాలని. కాలనీలలో చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని జి టేపు క్వార్టర్స్ వెనక భాగంలో డ్రైనేజీ కాలువలలో మురికినిళ్లు నిల్వ ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీ కాలనీ శుభ్రం చేసి డిడిటి మందు బ్లీచింగ్ చల్లాలని. పైన పొందు పరిచిన అంశాలని పెద్ద మనసుతో పరిష్కరించి ఈ విషయాలను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలు పరిష్కరిస్తారని తమరిని కోరడమైన. స్పందించిన ఆయన. సంబంధించిన అధికారులతో. మాట్లాడారు.త్వరలో డ్రైనేజీ కాలువలు మరమ్మత్తులు చేస్తామని. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో. వై శీను గోపాల్ వెంకటేశ్వర్లు. కులమయ్య. తదితరులు పాల్గొన్నారు



# మాజి మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో టిడిపి విడి 20 కుటుంబలు వైసీపీ లో చేరిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 30:

నంద్యాల పట్టణంలో ని టిడిపి కి చెందిన ఉషేన్ బాషా,మదర్ సా, ఇలియస్,మహబూబ్,జహంగీర్,వారితో పాటు 20 కుటుంబాలు టిడిపి ని విడి నేడు మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.వారికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి కండువా కప్పి వైసీపీ లోకి హహ్వానించారు.వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరియు నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు మరియు నంద్యాల ను అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నందున వారికి ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఉషేన్ బాషా,మరియు వారి సన్నితులు తెలిపారు.

# నలంద జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 30:



నంద్యాల పట్టణం నూనెపల్లె ఎన్జీవోస్ కాలనీ రోడ్ లో ఉన్న నలంద జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరషన్ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఆఫీసర్ గారికి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల నడుస్తుందని కళాశాలకు కావాల్సిన రెండెకరాల ఆట స్థలం ఎక్కడ ఉందని విద్యార్థులకు సరిపడా విశాలమైన తరగతులలో ఉన్నాయా అని ప్రశ్నించారు. అదేవిధంగా కళాశాలలో హాస్టల్లో నిర్వహించడానికి అనుమతులు ఎక్కడున్నాయని తెలియజేశారు. కళాశాలలో విద్యార్థులకు జరిగిన గొడవలను అడ్డం పెట్టుకొని కళాశాల యాజమాన్యం విద్యార్థులను వారి ఇష్టానుసారంగా విద్యార్థులను కొట్టి తీవ్ర గాయాలకు గురిచేసిన కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నాం అని అన్నారు. కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల నడుపుతున్న నలంద జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పోలయ్య కి వినతి పత్రం అందించడం జరిగిందని తెలియజేశారు. వెంటనే కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థులకు గాయాలు చేసిన యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు మధు కిరణ్, వేణుగోపాల్ వీరమధు తదితరులు పాల్గొన్నారు.

# నలంద జూనియర్ కాలేజ్ ను సీజ్ చేయాలి.

ఆంధ్రప్రదేశ్ నంద్యాల నవంబర్ 30:



6మంది విద్యార్థులకు శిరోముండనం చేయించి , ఓ విద్యార్థిని చేయి విరగొట్టిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి , నలంద జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి.!నలంద జూనియర్ కాలేజీకి వత్తాసు పలికి , మద్దతిస్తున్న ఆర్ఐఓ గురువయ్య శెట్టికి వ్యతిరేఖంగా నంద్యాలలోని పద్మావతి నగర్ సర్కిల్లో ఆర్ఐఓ ధిష్టిబొమ్మను దహనం చేసిన విద్యార్థి , యువజన , ప్రజా సంఘాల నేతలు.! నలంద జూనియర్ కాలేజీపై చర్యలు తీసుకొని , యాజమాన్యాన్ని అరెస్ట్ చేసేవరకు పోరాటం ఆగదని హెచ్చరించిన నేతలు.!నంద్యాల జిల్లా కేంద్రం నలంద జూనియర్ కాలేజీలో జరిగిన " విద్యార్థులకు శిరోముండనంపై జిల్లా కలెక్టర్ స్పందించాలి.

# అక్రమ అరెస్టులు చేయడం దారుణం.

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 30:

నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి గ్రామ పరిధిలో అవుకు రిజర్వాయర్ రెండవ టన్నెల్ ప్రారంభోత్సవానికి నవంబర్ 30వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం చాలా దారుణం అని అన్నారు. జిల్లానాయకులు, సహాయక కార్యదర్శి బత్తిని ప్రతాప్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కామ్రేడ్ వనం వెంకటాద్రి లు మాట్లాడుతూ నంద్యాలలో ఉన్న పోలీసులు విద్యార్థి ప్రజాసంఘాల నాయకులని అరెస్ట్ చేసి , సీఎం పర్యటనకు నేతలు వెళ్లకుండా పోలీసులు నోటీసులు అందజేసి స్టేషన్ కు తరలించడం జరిగింది.!అయితే నాయకులుప్రశ్నించకూడా దాఇదేనా స్వతంత్రదేశంలో జరిగే అన్యాయంపై ఎదురు తిరిగితే పోరాటం చేసిన నాయకులు కు విలువ ఇచ్చినది. అరస్ట్ లు వారిపై కేసులు పెట్టి వారిని చంపడానికి చూస్తున్నారు ఇలాగే అయితేరాబోయి రోజులల్లోబానిసత్వంగాబతుకుతాంఅనిఈ రోజు,డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముంది నిరసన తెలిపి మౌనం పాటించారు. అనంతరం రాబోయి రోజులల్లో ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం గద్దె దించాలనికోరుతూ,ఈ కార్యక్రమంలోమండలం నాయకులు రాజు, సతీష్ మనోహర్,రవి,జానీ తదితరులుపాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ల సమర శంఖారావం.

ఆంధ్ర ప్రదేశ్ పామర్రు నవంబర్ 30:

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుల ఆదేశాల మేరకు ఉమ్మడి కృష్ణా జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోలి వసంత్ కుమార్ అధ్యక్షతన పామర్రు నియోజకవర్గ సర్పంచుల సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పామర్రు నియోజకవర్గం సర్పంచుల సంఘం అధ్యక్షులుగా మర్రివాడ సర్పంచ్ శ్రీ వంపుగడవల ఫ్రాన్సిస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పంచాయతీ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకర్ రావు, పమిడిముక్కల మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు గోపవానిపాలెం గ్రామ సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య బలిపర్రు గ్రామ సర్పంచ్ సుధాకర్ ,పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత, రాపర్ల సెగ్మెంట్ జనసేన ఎంపీటీసీ కోనపరెడ్డి సుబ్బారావు , వల్లూరిపాలెం గ్రామ సర్పంచ్ రాజ్యలక్ష్మి , గరికపర్రు గ్రామ సర్పంచ్ రమాదేవి ,ఐలూరు గ్రామ సర్పంచ్ సుజాత, చోరగుడి గ్రామ సర్పంచ్ పూర్ణ కుమారి, మంటాడ గ్రామ సర్పంచ్ వీరమని , దగాని లెనిన్, ఎలమర్రు గ్రామ సర్పంచ్ కొల్లూరి అనూష, అలినక్కిపాలెం గ్రామ సర్పంచ్ అబ్బాస్, పసుమర్రు గ్రామ ఎంపీటీసీ అశోక్ , పసుమర్రు గ్రామ సర్పంచ్ కాకి నాగేంద్రం. వేల్పూరు గ్రామ సర్పంచ్ రత్నం దిలీప్, నిభానపూడి సర్పంచ్ డెక్క వీరాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి ఆర్థిక సహాయం.

## -ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 30:
అవుకు మండలం మెట్టుపల్లె సమీపంలో అవుకు రెండో టన్నెల్ జాతికి అంకితం చేసి పైలాన్ ను ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరైన సందర్భంగా.... తన మంచి మనసును మరోసారి చాటుకున్నారు.

అనంతపురం జిల్లా నార్పల మండలం బొమ్మకుంట గ్రామ నివాసితుడు నారా పుల్లారెడ్డి తనకు53 సంవత్సరాలని...ఒక కిడ్నీ మాత్రమే ఉందని... అది కూడా చెడిపోయిందని తీవ్ర నొప్పులతో బాధపడుతున్నానని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక మరియు ఇతర సహాయాలను అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు.అలాగే అవుకు మండలం గోకులదిన్నె గ్రామ నివాసితుడు గంగే గుర్రప్ప తన కుమార్తె హర్షిత 16 నెలల పాపని... చిన్న వయసులోనే తన కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోందని వ్యాధి చికిత్సకు తగిన ఆర్థిక స్తోమత తమ వద్ద లేదని, ముఖ్యమంత్రి గారు సహాయం చేయాలని కోరగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ నార్పల మండలం బొమ్మకుంట గ్రామ నివాసితుడు నారా పుల్లారెడ్డి కిడ్నీ చికిత్స కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.అలాగే అవుకు మండలం గోకులదిన్నె గ్రామానికి చెందిన గంగే గుర్రప్ప కుమార్తె హర్షిత 16 నెలల పాప గుండె సంబంధిత వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయల చెక్కును తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు అందజేశారు.ముఖ్యమంత్రి అంద చేసిన సహాయానికి ముఖ్యమంత్రికి మరియు జిల్లా కలెక్టర్ కి వ్యాధిగ్రస్త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# రక్తదానంపై యువత ముందుకు రావాలి.

## కొలిమిగుండ్లలో ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ రక్త దాన శిబిరంలో.....

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల

ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల నవంబర్ 30:
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం ఆవరణంలో మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తూ స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను యువత ప్రోత్సహించి తలస్మియా చిన్నారులను, రక్తహీనతతో బాధపడే మాతృమూర్తులను కాపాడవలసిన బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగరాజు, సంజాముల మండలం మానవత సంస్థ నాయకులు నరసింహమూర్తి, కొలిమిగుండ్ల మండలం రెడ్ క్రాస్ ప్రతినిధులు హుస్సేన్ వలి, గురుమోహన్, చంద్రమోహన్ గౌడ్ , సుబ్బరాయుడు, కొండయ్య,శివ,అచ్యుత మరియు మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ భవిష్యత్తులో జిల్లాలో అన్ని ప్రాంతాల్లో రక్తదానంపై అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని అలాగే ప్రతి స్కూల్లో కళాశాలలో రక్త గ్రూపు పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి తమ గ్రూపు తెలుసుకొనటంపై ఆవశ్యకతను వివరిస్తామని సిపిఆర్ ప్రథమ చికిత్స పై విద్యార్థిని విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకె ఆవుకు రెండో టన్నెల్ ప్రారంభం.

శ్రీశైలం కుడి గట్టు కాలువ క్రింద 1.5 లక్షల ఎకరాలకు సాగు నీటి సరఫరా.. గాలేరు నగరి సుజల స్రవంతి పథకం క్రింద గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, మైలవరం, పైడిపాలెం తదితర రిజర్వాయర్లకు రోజుకు 1 టీఎంసీ చొ?న అదనపు నీటి సరఫరాకు వెసులుబాటు.. ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు.. 1.31 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ- 640 గ్రామాల్లోని 20 లక్షల మందికి త్రాగునీరు..

కృష్ణా నదిలో వరద నీరు లభ్యమయ్యే సమయం రోజురోజుకి తగ్గిపోతున్న నేపథ్యంతో, నేడు ప్రారంభిస్తున 20 వేల క్యూసెక్కులకు అదనంగా మరో 10 వేల క్యూసెక్కుల నీటిని త్వరితగతిన తరలించేలా రూ. 1,297.78 కోట్ల వ్యయంతో చురుగ్గా అవుకు టన్నెల్-3, డిస్ట్రిబ్యూటరీ మరియు ఇతర అనుబంధ పనులు.. రూ. 934కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తి.. మొత్తం 5.801కి.మీ పొడవులో ఇప్పటికే 4.526 కి.మీ పనుల పూర్తి.. దీనితో మొత్తం 30 వేల క్యూసెక్కుల నీటిని తరలించే వెసులుబాటు..

అవుకు ప్రాజెక్టుకు ఇప్పటి వరకు చేసిన వ్యయం
2004-05 నుండి 2013-14 వరకు 340.53 కోట్లు
2014-15 నుండి 2018-19 వరకు 81.55 కోట్లు
2019-20 నుండి 2023-24 36 వరకు 145.86 కోట్లు ఇదే సమయంలో టన్నెల్ 3 కి 934 కోట్లు.
ఇప్పటివరకు చేసిన మొత్తం వ్యయం రూ. 1,501.94 కోట్లు.

గోరకల్లు నుంచి 20 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 60 కి.మీ పొడవున వరద కాలువ, కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనుల పూర్తి...అన్ని అవాంతరాలను అధిగమించి, ఫాల్ట్ జోన్లో 180 మీటర్ల సొరంగం నిర్మాణంతో పాటు లైనింగ్ పనులుపూర్తి.. కుడి, ఎడమ టన్నెల్స్లో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు... తద్వారా రాయలసీమకు మరో 10,000 క్యూసెక్కుల నీరుఅదనంగా తరలించే వెసులుబాటు.. గాలేరు-నగరి వరద కాలువ ద్వారా 15 రోజుల్లోనే గండికోట రిజర్వాయర్ నింపేందుకు అవకాశం...శ్రీశైలం జలాశయానికి వరద వచ్చే సమయంలో 20 వేల క్యూసెక్కుల చొప్పున రాయలసీమకు రోజుకు 2 టీఎంసీల నీటి సరఫరా..
రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలు..
దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమ తాగు, సాగునీటి కష్టాలను, పారిశ్రామిక అవసరాలను తీర్చే లక్ష్యంతో.. ఒక వైపు గ్లోబల్ వార్మింగ్ కారణంగా వర్షాలు, వరద వచ్చే రోజులు తగ్గిపోతుంటే, మరోవైపు పక్క రాష్ట్రం వివిధ లిఫ్ట్ ద్వారా 800 అడుగుల లోపు నుంచే వీటిని డ్రా చేయడంతో పాటు విద్యుత్తును ఉత్పత్తి కూడా చేస్తున్న పరిస్థితి.. ఈ నేపథ్యంలో శ్రీశైలంలో 875 అడుగులు మించితే గానీ మనకు కేటాయించిన పూర్తి నీటిని డ్రా చేయలేని స్థితిని చక్కదిద్దుతూ.. ఒకవైపు కాలువల సామర్థ్యం పెంచుతూనే, మరో వైపు 797 అడుగుల నుంచే నీరు తీసుకోగలిగి త్వరితగతిన ప్రాజెక్టులు నింపేలా, రోజుకు 3 టీఎంసీల జలాలను కరవు ప్రాంతాలకు న్యాయం చేస్తూ తరలించడానికి చురుగ్గా రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు..
పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచడంతో పాటు కాలువల వెడల్పు, లైనింగ్ పనులు, అదనపు టన్నెల్స్ నిర్మించి గోరకల్లు, అవుకు రిజర్వాయర్ల ద్వారా తక్కువ సమయంలో అన్ని పథకాలకు సరిపడా నీరు అందించడానికి చర్యలు...రూ.600 కోట్ల వ్యయంతో తెలుగు గంగ లింక్ కెనాల్ ప్రవాహ సామర్థ్యం 15 వేల క్యూసెక్కులకు విస్తరణ..
ఎస్సార్ బీసీ జి ఎన్ ఎస్ ఎస్ సామర్థ్యం రెండూ కలిపి 30వేల క్యూసెక్కులకు పెంచేందుకు చురుగ్గా పనులు.. కుందూ నది, నిప్పుల వాగు సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచి సోమ శిల వరకు నీటి సరఫరా..
గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బ్రహ్మంసాగర్ రిజర్యాయర్ లీకేజి సమస్యను ప్లాస్టిక్ డయాఫ్రమ్ వాల్ సాంకేతికతతో అరికట్టడంతోపాటు తక్కువ సమయంలో అన్ని ప్రాజెక్టులకు సరిపడా నీళ్లందించేలా రూ.600 కోట్లతో తెలుగు గంగ కాలువ సామర్థ్యాన్ని లైనింగ్ ద్వారా పెంచి పూర్తి సామర్థ్యం మేరకు 17 టీఎంసీల నీరు నింపిన రాష్ట్ర ప్రభుత్వం.
253 కోట్లతో లక్కసాగరం వద్ద హెచ్ ఎన్ ఎస్ ఎస్ పంప్ హౌస్ ప్రాజెక్ట్ చేపట్టి ఇప్పటికే పూర్తి చేసి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 77 చెరువులకు సాగు నీరు అందించి 10 వేల ఎకరాలకు పైగా సస్యశ్యామలం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

# కురువ సంఘం కార్తీక వనభోజనాన్ని జయప్రదం చేయండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 30:
నంద్యాల పట్టణమునందు కురువ సంఘ ప్రథమ కార్తిక మాస వనభోజన మహోత్సవాలను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు. డిసెంబర్ మూడవ తారీకున ఆదివారము ప్రథమ నంది దేవస్థానములో వేడుకలను నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు కైప విజయకిరణ్ తెలిపారు. బీరప్ప స్వామికి, ఉసిరి చెట్టుకు పూజ కార్యక్రమంతో ప్రారంభమై వేడుకలు వనభోజనాలతో ముగిస్తాయని గౌరవాధ్యక్షులు శ్రీరాములు తెలిపారు. కురువ వయోవృద్ధులకు సన్మానం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నంద్యాల పట్టణ కురుబ సంఘం కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# పిల్లల ఎదుగుదలకు ప్రణాళిక సిద్ధం చేయండి.

## -గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై మరింత శ్రద్ధ తీసుకోండి.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 30:
అంగన్వాడీ కేంద్రాలలో తక్కువ బరువు ఉన్న పిల్లల ఎదుగుదలకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు.
గురువారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుంచి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, ఆరోగ్యం మరియు స్త్రీ శిశు సంక్షేమం – ప్రభుత్వ పథకాలు మరియు ఎస్డిజి సూచికలు, పాఠశాల విద్య, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై వివిధ కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.
కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు గర్భిణీ స్త్రీల రక్తహీనతను అధిగమించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు, క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. రక్తహీనత లోపం ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ఐరన్ ఫోలిక్ టాబ్లెట్లతో పాటు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లను కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను కూడా త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు.
గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే ప్రక్రియపై కేంద్ర బృందంతో వెరిఫికేషన్ ఉన్నందున బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లోనే తప్పక ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని పంచాయతీ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈవో సుధాకర్ రెడ్డి,, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాద వృత్తిలో రాణించాలి

## -పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య....

పత్తికొండ నవంబర్..30
పత్తికొండ:న్యాయవాద వృత్తిలో రాణించాలి అంటే నైపుణ్యం పెంచుకోవడం తో పాటు, నిరంతరం అధ్యయనం చేయాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య అన్నారు. గురువారం పత్తికొండ పట్టణంలోని బార్ అసోసియేషన్ లో నూతన న్యాయవాదులు గా ఉప్పర నాగరాజు, జూటూరు నాగభూషణం సభ్యత్వం తీసుకున్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.రంగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి వి.దివ్య హాజరై మాట్లాడారు. న్యాయవాద వృత్తి గౌరవ పదమైనదని, చట్టాల గురించి తెలుసుకొని ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించాలని సూచించారు. ప్రతిరోజు కోర్టుకు హాజరై కేసులకు సంబంధించిన ప్రతి విషయాలను తెలుసుకోవాలని సూచించారు. నూతన సభ్యుల కు సీనియర్, జూనియర్ న్యాయవాదులను పరిచయం చేశారు. పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశాధికారి మహేష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, ఈరన్న మల్లికార్జున, సత్యనారాయణ, బాలభాష, దామోదరాచారి, రవి ప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, నెట్టేకల్లు, నరసింహులు, భాస్కర్, కబీర్దాస్, రవి, లక్ష్మన్న, హరి తదితరులు పాల్గొన్నారు.



# రెక్కలు విచ్చిన సీతా కోక చిలుక



ది ఆర్చీస్ వెబ్ సిరీస్ తో నటిగా ఆరంగేట్రం చేస్తోంది సుహానా ఖాన్. కింగ్ ఖాన్ షారూఖ్ నటవారసురాలిగా రంగ ప్రవేశం చేస్తున్న సుహానాపైనే అందరి కళ్లు ఆర్చీస్ వెబ్ సిరీస్ తో నటిగా ఆరంగేట్రం చేస్తోంది సుహానా ఖాన్. కింగ్ ఖాన్ షారూఖ్ నటవారసురాలిగా రంగ ప్రవేశం చేస్తున్న సుహానాపైనే అందరి కళు . తన తొలి సినిమాలో ఎలా నటిస్తుందో చూడాలని అందరిలో ఆసక్తి. ఇప్పటికే ది ఆర్చీస్ నుంచి టీజర్, ట్రైలర్, పాటలు సహా ప్రతిదీ వెబ్ లో దూసుకెళ్లాయి. వీటికి అద్భుత స్పందన వచ్చింది. ట్రైలర్ లో సుహానా రెట్రో స్టైల్ లుక్ కి అభిమానులు ఫిదా అయిపోయారు. ఇటీవల ది ఆర్చీస్ ని ప్రమోట్ చేస్తున్న సుహానా ఫోటోషూట్లు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. తాజా ఫోటోషూట్ లో సుహానా బటర్ ఫ్లై లుక్ ఫ్యాన్స్ లోకి దూసుకెళ్లింది. మిరుమిట్లు గొలిపే ఫ్లోరల్ మిడీ తరహా డిజైనర్ డ్రెస్ లో సుహానా ఎంతో లవ్ లీ గా కనిపిస్తోంది. మేకప్ జిగ్ జాగ్ అంతగా డామినేట్ చేయకుండా ఎంతో డీసెంట్ గాను ఈ డిజైనర్ లుక్ కనిపిస్తోంది. రెక్కలు విచ్చిన సీతాకోక చిలుక అంత అందంగా ఉందని పొగిడేస్తున్నారు. షారూఖ్ కుమార్తె ఎలివేషన్ స్పెషల్ గా ఉందంటూ అంతా ప్రశంసిస్తున్నారు. గాయనిగా సుహానా: ది ఆర్చీస్ తో సుహానా నటిగానే కాదు గాయనిగాను పరిచయమవుతోంది. కొత్తగా విడుదల చేసిన సినిమా పాట 'జబ్ తుమ్ నా థీన్' పాటను తొలిసారిగా పాడింది. జోయా అక్తర్ లైవ్-యాక్షన్ మ్యూజికల్ 'ది ఆర్చీస్' కోసం సుహానా స్వయంగా పాట పాడటం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఈ పాటలో డాట్, జావేద్ అక్తర్, శంకర్-ఎహసాన్-లాయ్, తేజస్ సహా ఇతర కళాకారుల సహకారం కూడా ఉంది. సోషల్ మీడియాలో సుహానా ఖాన్ తన సహచరులకు కృతజ్ఞతలు తెలిపింది. జోయా అక్తర్ - శంకర్ మహదేవన్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ హృదయపూర్వక పోస్ట్‌ను షేర్ చేసింది. నా మొదటి పాట నేను పాడాను!! నాతో చాలా ఓపికగా ఉన్నందుకు ధన్యవాదాలు. దయ చేసి వినండి అని ఎక్స్ లో పేర్కొంది. నటించిన తొలి చిత్రంతోనే గాయనిగాను సుహానా రంగ ప్రవేశం చేయడంపై అభిమానుల్లో నిరీక్షణను మరింత పెంచింది. ది ఆర్చీస్ ఈ సంవత్సరంలో అతిపెద్ద విడుదలలలో ఒకటిగా నిలిచింది. 1960ల నాటి ఇడిలిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందించిన మ్యూజికల్ డ్రామా 'ది ఆర్చీస్' నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. టైగర్ బేబీ, ఆర్చీ కామిక్స్, గ్రాఫిక్ ఇండియా సమర్పణ సహకారంతో జోయా అక్తర్ తెరకెక్కించిన ఈ చిత్రం 7 డిసెంబర్ 2023న ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్‌లోకి విడుదలవుతుంది. ది ఆర్చీస్ సహనటులు డాట్ (అదితి), అగస్త్య నందా, ఖుషీ కపూర్, మిహిర్ అహుజా, వేదంగ్ రైనా, యువరాజ్ మెండా కీలక పాత్రల్లో నటించారు

## అందం .. ఆకర్షణ ఆమె సొంతం:



ఒకప్పుడు తెలుగు సినిమాలలో తెలుగు ప్రాంతానికి చెందిన .. తెలుగు భాష వచ్చిన హీరోయిన్స్ మాత్రమే కనిపించేవారు. అందువలన తెలుగు కథలలో తెలుగుదనం ఉట్టిపడుతూ ఉండేది. ఆ తరువాత కాలంలో తెలుగు తెరపై తెలుగు హీరోయిన్స్ సంఖ్య తగ్గుతూ వచ్చింది. తెలుగు తెరపై బాలీవుడ్ హీరోయిన్స్ జోరు పెరుగుతూ పోయింది. ఒక దశ తరువాత తమిళ .. మలయాళ భామల రాక ఎక్కువైంది. అక్కడి హీరోయిన్స్ ఇక్కడ చక్రం తిప్పడం మొదలైంది. ఇప్పటికీ అదే పరిస్థితి నడుస్తోంది. ఇంత పోటీ ఉన్నప్పటికీ, తెలుగు తెరపై తమ జోరు చూపించాలనే ఉద్దేశంతో తెలుగు ప్రాంతాలకి చెందిన కొంతమంది హీరోయిన్స్ గట్టిగానే ట్రై చేస్తూ వెళ్లారు. అలాంటివారి జాబితాలో అంజలి .. స్వాతి రెడ్డి .. ఆనంది .. బిందుమాధవి కనిపిస్తారు. అయితే వీళ్లంతా తెలుగులో కంటే తమిళంలోనే ఎక్కువ గుర్తింపును తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో లోనే వరంగల్ కి చెందిన ఈషా రెబ్బా కూడా గట్టి పట్టుదలతోనే ముందుకు వెళుతోంది. అవకాశాలను సంపాదించుకుంటోంది. ఫొటో షూట్ లతో తన గ్లామర్ ఎంతమాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంటుంది. మంచి హైటూ .. ఆకర్షణీయమైన రూపం ఉన్న ఈషా రెబ్బాకి సరైన హిట్ పడితే, దశ తిరిగే అవకాశాలు ఇప్పటికీ పుష్కలంగానే ఉన్నాయనే విషయం ఈ పిక్స్ చూస్తే అర్థమైపోవడం లేదూ!

# 'దూత' కథను సినిమాగా చేయనిది అందుకే: చైతూ

విక్రమ్ కుమార్ దర్శకత్వంలో నాగచైతన్య 'దూత' వెబ్ సిరీస్ చేశాడు. రేపటి నుంచి అమెజాన్ ప్రైమ్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్ ప్రమోషన్స్ లో చైతూ బిజీగా ఉన్నాడు. తాజాగా 'గ్రేట్ ఆంధ్ర'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ .. " నేను చేసిన ఫస్టు వెబ్ సిరీస్ ఇది. వెబ్ సిరీస్ లు కూడా చేయాలని నేను నిర్ణయించుకున్న సమయంలో ఈ ప్రాజెక్టు వచ్చింది" అని అన్నాడు.

"విక్రమ్ కుమార్ గారు కథ చెప్పగానే నాకు చాలా బాగా నచ్చేసింది. ఈ తరహా కథలను ఆయన చాలా బాగా డీల్ చేస్తాడనే విషయం కూడా నాకు తెలుసు. అందుకే ఇక నేను రెండో ఆలోచన చేయలేదు. అలాగని చెప్పి సినిమాగా చేస్తే బాగుంటుంది కదా అనే ఆలోచన కూడా చేయలేదు. ఎందుకంటే ఈ ఫార్మేట్ సినిమాకి వర్కౌట్ కాదు. ఒక సినిమా నుంచి ఆడియన్స్ ఆశించే అంశాలు ఇందులో ఉండవు" అని అన్నాడు.

" ఇప్పుడు చాలామంది స్టార్స్ వెబ్ సిరీస్ లు చేయడానికి ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. అందువలన నేను కూడా చేయాలనుకున్నాను. నాన్నగారితో చెబితే ఆయన కూడా ఎంకరేజ్ చేశారు. ఫస్టు పోస్టర్ తోనే లుక్ పరంగా మంచి రెస్పాన్స్ వచ్చింది. చాలా భాషల్లో .. చాలా దేశాల్లోకి ఈ సిరీస్ వెళుతోంది. ఇంత మైలేజ్ ఇచ్చే సిరీస్ చేయడం కంటే ఒక ఆర్టిస్ట్ కి ఏం కావాలి?" అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.



# రాయల్ బ్లూ క్వీన్ సమంత



సామ్ తాజాగా రాయల్ బ్లూ గౌన్ లో రాణిని తలపించింది. రాయల్ బ్లూ గౌన్ హెవీ వెయిట్ పాలిమర్ తో రూపొందించినది . అందానికి అందం ప్రతిభతో దశాబ్దం పైగా సౌత్ ని ఏలింది అందాల కథానాయిక సమంత రూత్ ప్రభు. ఈ పదేళ్ల కెరీర్ లో అగ్ర కథానాయిక హోదాను అందుకుని ఇప్పుడు ఉత్తరాది పరిశ్రమలోను నటించేందుకు ప్రణాళికల్లో ఉంది. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో నటించాక సమంత పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. రాజీ అనే ఎల్.టి.టి.ఇ తీవ్రవాదిగా సమంత అద్భుతంగా నటించింది. ఇటీవలే దేవరకొండ సరసన ఖుషీ చిత్రంలో నటించిన సామ్ తదుపరి ప్రాజెక్ట్ గురించి అంతగా అప్ డేట్ లేదు. ప్రస్తుతం మయోసైటిస్ చికిత్స కోసం సమంత కొంత కాలం విశ్రాంతి తీసుకోవాల్సి ఉందని కథనాలొచ్చాయి. అయితే సామ్ ఇతర ప్రాజెక్టులకు మయోసైటిస్ అడ్డంకి కాలేదు. జిమ్ లో నిరంతరం శ్రమిస్తూ ఆరోగ్య నియమాలతో ఈ వ్యాధిని అదుపులో ఉంచింది. మరోవైపు వరుస ఫోటోషూట్లతో అభిమానులను నిరాశపరచడం లేదు. ఎవ్వర్ లేటెస్ట్ ఫోటోషూట్లతో సామ్ విరుచుకుపడుతోంది. సామ్ తాజాగా రాయల్ బ్లూ గౌన్ లో రాణిని తలపించింది. రాయల్ బ్లూ గౌన్ హెవీ వెయిట్ పాలిమర్ తో రూపొందించినది . ఈ డిజైనర్ డ్రెస్ లో సామ్ ఎంతో హుందాగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. తాజాగా డిజైనర్ అమిత్ అగర్వాల్ ఇన్ స్టాలో ఈ ఫోటోషూట్ ని షేర్ చేసి ఇలా వ్యాఖ్యానించారు. 'సమంతా మా రాయల్ బ్లూ గౌనులో ఎంతో అందంగా ఉంది. చేతితో నేసిన పాలిమర్ టెక్స్‌టైల్ .. క్లిష్టమైన ట్యూబులర్ ప్లీటింగ్‌ను కలిగి ఉన్న డిజైనర్ డ్రెస్ ఇది. ఈ దుస్తుల్లో అంతా కలలా కనిపిస్తోంది.." అని వ్యాఖ్యను జోడించారు. లక్ష్మి లెహెర్ దీనికి స్టైలింగ్ చేసారు. సమంతపై చై పొగడ్త: సమంత రూత్ ప్రభు నటించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌ని తాను చూశానని ఈ సీజన్ ను ఇష్టపడ్డానని నాగ చైతన్య వెల్లడించాడు. ఇటీవలి కాలంలో తనను విశేషంగా ఆకట్టుకున్న ఒక వెబ్ సిరీస్ పేరు చెప్పమని ప్రశ్నించగా చైతూ ఈ విషయాన్ని వెల్లడించాడు. నాగచైతన్య 'ధూత' సిరీస్‌తో %ఱు%లో అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. 'ది ఫ్యామిలీ మ్యాన్'ని విడుదల చేసిన అదే ప్లాట్‌ఫారమ్‌లో ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. తాజా ఇంటర్వ్యూలో నాగ చైతన్యను "మీ మనసును కదిలించిన భారతీయ వెబ్ సిరీస్ ఏది?" అని అడిగారు. ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ అని బదులిచ్చారు. రాజ్ %డ ఱఖ% దర్శకత్వం వహించిన ఈ సిరీస్ 2019లో విడుదలైంది. మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటించగా, 2021లో విడుదలైన రెండవ సీజన్‌లో సమంత కీలక పాత్ర పోషించారు. దూత సిరీస్ లో నాగ చైతన్య జర్నలిస్ట్ పాత్రను పోషిస్తున్నట్లు వెల్లడించారు

# రష్మిక ఆ భామనే ఫాలో అవుతోందా



తమిళ్ మినహా ఏ భాషలోనూ సినిమాలు చేయకుం డా కేవలం అక్కడే రెండు రకాల సినిమాలు చేస్తోంది. నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్నా .. లేడీ సూపర్ స్టార్ స్ట్రాటజీని ఫాలో అవుతుందా? ప్లానింగ్ అంతా ఆమె దగ్గర నుంచే కాపీ కొడుతుందా? అంటే అవుననే తెలుస్తోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార కెరీర్ బ్యాలెన్స్ ముందుకు తీసుకెళ్తోన్న సంగతి తెలిసిందే. తమిళ్ మినహా ఏ భాషలోనూ సినిమాలు చేయకుం డా కేవలం అక్కడే రెండు రకాల సినిమాలు చేస్తోంది. ఓవైపు హీరోలతో కమర్శియల్ చిత్రాలు చేస్తూనే మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లోనూ నటిస్తోంది. నాలుగేళ్లగా అమ్మడు ఇదే స్ట్రాటజీని అనుసరిస్తుంది. ఈ మధ్యనే తో బాలీవుడ్ లోనూ అడుగు పెట్టింది. అక్కడ కొత్త అవకాశాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్ట్రాటజీ మారుస్తుందా? కొత్త ప్లానింగ్ ఏదైనా చేస్తుందా? అన్నది చూడాలి. అయితే ఈ విషయంలో నయనతార స్ట్రాటజీని తెలివిగా ఫాలో అవుతుంది రష్మిక మందన్న. అమ్మడు బాలీవుడ్ కి వెళ్లినంత మాత్రాన టాలీవుడ్ ని అశ్రద్ధ చేయలేదు. రెండు భాషల్ని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేస్తోంది. ఇంకా చెప్పాలంటే? నయన్ కంటే ఇంకాస్త యాక్టివ్ గా పనిచేస్తుంది అనొచ్చు. కమర్శియల్ సినిమాలతో పాటు...లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు ఈ మధ్యనే బాగానే పట్టాలెక్కిస్తుంది. అలాగే కీలకమైన పాత్రల్లో నటించే ఛాన్స్ వస్తే ఆ రకంగానూ మిస్ చేసుకోవడం లేదు. చిన్న పాత్ర అయినా బలంగా ఉంది అంటే నో అనకుండా చేస్తుంది. సీతారామం లో హీరోయిన్ కాకపోయినా ఆఫ్రీన్ రోల్ తో ఎంతగా కనెక్ట్ అయిందో తెలిసిందే. ఒకేసారి ఇన్ని రకాల పాత్రలు పోషించడం అంటే చిన్న విషయం కాదు. ఎంతో కమిట్ మెంట్..డెడికేషన్ ఉండాలి. ఇవన్నీ రష్మికలో దండీగా ఉన్నాయి. ఫీమేల్ సెంట్రిక్ చిత్రాలు ఇప్పుడిప్పుడే మొదలు పెడుతుంది. వాటి ఫలితాలు ఎలా ఉంటాయి? అన్నది చూడాలి. చురుకైన నటి. యువతని ఆకర్షించే లక్షణాలు ఎన్నో ఉన్నాయి. ఆ క్రేజ్ ని తెలివిగా ఎన్ క్యాష్ చేసుకునే స్ట్రాటజీ రష్మిక దగ్గర ఉంది.